



# మనం

MANAM

చిత్తూరు | తిరుపతి

శనివారం 20 జూన్ 2026

4 పేజీలు





## ఆర్టికల్ 25 ను అమలు చేయాలని వినతి



- మాజీ పార్లమెంట్ సభ్యులు జీవి హర్ష కుమార్.
- బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్

తిరుపతి మే 19 ఆంధ్ర మనం : భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ను ఖచ్చితంగా అమలు చేయాలని గవర్నర్ హిజ్ ఎక్సలెన్సీ జస్టిస్(రిటైర్డ్) సయ్యద్ అబ్దుల్ నజీర్ కు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ అధికారిక వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు . శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాజ్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ హిజ్ ఎక్సలెన్సీ జస్టిస్(రిటైర్డ్) సయ్యద్ అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలవాలతో సన్మానించి వినతి పత్రం అందజేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు జీవి హర్ష కుమార్ మరియు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ రాజ్ భవన్ లో జరిగిన ప్రత్యేక సమావేశంలో దళిత క్రైస్తవుల షెడ్యూల్ కులాల ఎస్సీ హోదాను పరిరక్షించేందుకు కృషి చేయాలని కోరారు. క్రైస్తవ మతాన్ని స్వీకరించినందుకే దళితులకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన ఎస్సీ హోదాను నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించి ఆచరించే ప్రాథమిక హక్కు ఉందని పేర్కొన్నారు.

### సూపర్ సిక్స్ హామీల అమలుతో

# ప్రజల్లో పెరిగిన నమ్మకం

## పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయుచున్నది:



- జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- సమగ్ర అభివృద్ధి, సంక్షేమ గణాంకాలను నివేదించిన: కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, జూన్ 19 మనం న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామని, మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఎం రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో 2 ఏళ్ల నమ్మకం -అభివృద్ధి, సంక్షేమం పేరిట జిల్లాస్థాయి వేడుకలను శుక్రవారం పివికెఎన్ డిగ్రీ కళాశాల ఆవరణలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎంపీ డి ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు జిల్లా టిడిపి ప్రెసిడెంట్ షణ్ముఖ రెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి, హస్తకళల డైరెక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు, చూడ చైర్మన్ కటారి హేమలత, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం,పికెయం హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, తెలుగుదేశం యువత అధ్యక్షుడు వరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, జోనల్ కోఆర్డినేటర్ రామ్ చరణ్ సత్యం, కుప్పం నియోజకవర్గ ముఖ్యమంత్రి పిఏ శ్రీకాంత్, మాజీ ఎంపీ దుర్గా, మాజీ ఎమ్మెల్యేలు ఎస్ మనోహర్, గాంధీ, ప్రముఖులు పాల్గొన్నారు

కార్యక్రమంలో తొలుత అతిధులు వివిధ శాఖ వారిగా వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, తెలుగుతల్లి ప్రార్ధనా గీతంతో వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా

జిల్లా ఇన్చార్జి మంత్రి , రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు ఎం రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజా విశ్వాసం పెరిగాయి,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం ప్రజా విశ్వాసం దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ ఫలాలను పొందుతున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు

2లో


## శ్రీ మహాలక్ష్మీ దీపోత్సవం ఐశ్వర్యానికి ప్రతీక

- తిరుపతిలో వైభవంగా శ్రీ మహాలక్ష్మీ దీప పూజ
- గోవింద నామస్మరణతో మారుమోగిన శ్రీ రామచంద్ర పుష్కరిణి
- భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు



తిరుపతి(టిటిడి),జూన్ 19, మనం న్యూస్: సకల సంపదలకు అధిష్ఠాన దేవత అయిన శ్రీ మహాలక్ష్మీదేవిని ఆరాధించే పవిత్రమైన శ్రీ మహాలక్ష్మీ దీప పూజ కార్యక్రమం శుక్రవారం తిరుపతిలోని శ్రీ రామచంద్ర పుష్కరిణి వద్ద భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా టీటీడీ జేఈవో డాక్టర్ శరత్ మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో జీవించాలని సంకల్పించి టీటీడీ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఎస్వీబీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మీ దీప పూజ భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోందని చెప్పారు. ఇకపై ప్రతి నెల రెండో శుక్రవారం వివిధ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, దీపం వెలిగే చోట శుభం, ఐశ్వర్యం నెలకొంటాయని అన్నారు. భక్తుల భాగస్వామ్యంతో టీటీడీ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విశేష ఆదరణ పొందుతోందన్నారు.బోర్డు సభ్యురాలు శ్రీమతి పనబాక లక్ష్మీ మాట్లాడుతూ, టీటీడీ చేపడుతున్న ధార్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. తిరుపతి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమన్నారు.హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ, దీపం జ్ఞానానికి, శుభానికి, ఐశ్వర్యానికి ప్రతీక అని చెప్పారు.

## పనపాకం పంచాయతిలో ఇంటింటి ఓటరు ధృవీకరణ పక్రియ ప్రారంభం



- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్ సిపి నాయకులు

చంద్రగిరి, జూన్ 19 మనం న్యూస్: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఇంటింటి ఓటరు ధృవీకరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో చంద్రగిరి మండలం,పనపాకం పంచాయతిలోని 3 పోలింగ్ కేంద్రాలల్లో వైఎస్సార్ సిపి నాయకులు, బిఎల్ఏలు, బిఎల్ఓలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా, పారదర్శకంగా రూపొందించేందుకు ప్రతి ఓటరు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వైఎస్ యంపిపి వెంకటరత్నం,పనపాకంలోని పోలింగ్ కేంద్రాల బాధ్యులు చెంగల్రాయులు, మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ద్వారా బూత్ స్థాయిలో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటింటికీ వెళ్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తున్నారని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్సార్ సిపి సమన్మయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదేశాలమేరకు ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు, అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బీఎల్ఓలు, పార్టీ కార్యకర్తలు నిరంతరం సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు.ఓటర్లు తమకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి బీఎల్ఓలకు నేరుగా గానీ లేదా బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) ద్వారా గానీ అందజేయవచ్చని సూచించారు. డిజిటల్ పరిజ్ఞానం ఉన్నవారు ఆన్‌లైన్ ద్వారా కూడా తమ వివరాలను సులభంగా సమర్పించవచ్చని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా, అలాగే జాబితా ప్రక్షాళనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో బీఎల్ఓలు ధనంజయవర్మ,కార్తీక్, బాలసుబ్రహ్మణ్యం,బిఎల్ఏలు కసాగోపాల్,అమాస నాగేశ్వరరావు, కె.రాము,నాయకులు పాల్గొన్నారు.

## సైదాపేట మస్జిద్ - ఏ - ఫిర్దౌస్ లో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన నిస్సార్ అహమ్మద్.

- ప్రార్ధనల అనంతరం సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పైన అవగాహన



మదనపల్లె జూన్ 19,మనం న్యూస్:శుక్రవారం పవిత్రతకు, ముస్లింల మత ప్రార్ధనలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజు కావడంతో మదనపల్లె వైయాస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మదనపల్లె టౌన్ సైదాపేట మస్జిద్ - ఏ - ఫిర్దౌస్ లో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు సైదాపేట మస్జిద్ - ఏ - ఫిర్దౌస్ లో ప్రత్యేక ప్రార్ధనలు ప్రత్యేక ప్రార్ధనలలో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదులో ప్రార్ధనలు చేయడానికి విచ్చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ముస్లింలతో కలిసి ప్రార్ధనలు చేశారు. అనంతరం సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పైన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి వుండాలని, ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమంలో ఓటర్ల అందరూ సరైన అవగాహనతో బిఎల్ఓ లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్ పైన ఎలాంటి అనుమానాలు వున్న అవెన్యూ రోడ్డు లోని వైయస్సార్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్ రూంలో సర్ కు సహకారం అందించడానికి టీం ఏర్పాటు చేయడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు నూర్-ఎ-ఆజామ్, షఫివుల్లా, ముతవల్లె ఖాజా, అబిద్, ఎన్. నవాజ్, తాజ్, సమద్ భాయ్, సత్తార్ భాయ్, జైనుద్దీన్, హబీబ్, సోహైల్, ఇలియాస్, చాంద్ బాషా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన నగరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

పుత్తూరు జూన్ 19 మనం న్యూస్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని నగరి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగరి కాంగ్రెస్ పట్టాణాధ్యక్షుడు అల్లాపిచ్చాయ్, రూరల్ మండల అధ్యక్షులు కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో అతిధులుగా డి సి సి అధ్యక్షులు రమేష్, నగరి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సి. కె. కార్తికేయన్ గారు కేక్ కట్ చేసి, ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ దేశ యువత, రైతులు, కార్మికులు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం

2లో

## పల్స్ పోలియో పై శిక్షణ కార్యక్రమం



వెదురు కుప్పం. మనం న్యూస్ జూన్ 19:వెదురుకుప్పం మండల కేంద్రము లో పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం నందు 28-06-2026 నుండి 30-06-2026 వరకు జరుగబోవు పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఎంపీడీఓ పురుషోత్తం, మాట్లాడుతూ 28-06-2026 వ తేదీన పోలియో బూత్ ద్వారా 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడము జరుగుతుంధని మరియు 29, 30 వ తేదీలలో ఆరోగ్య శాఖ సిబ్బంధి ప్రతి ఇంటిని సంధర్శించి మిగిలిన పిల్లలకి ఇంటి వద్దనే పోలియో వ్యాక్సిన్ వేయడం జరుగుతుంధని తెలియజేసారు. పచ్చికాపల్లం పిహెచ్‌సి పరిధిలోని 32 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా 4279 మంధి 5 సంవత్సరాల లోపు పిల్లలకి 100 శాతం పల్స్ పోలియో వ్యాక్సిన్ పూర్తి చేయవలసిందిగా ఆరోగ్య శాఖ సిబ్బంధికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణ చైతన్య, ఎంఈఓ దామోదరం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శకుంతల, సీహెచ్‌వో మధుసూధన్, మెడికల్ సూపర్‌వైజర్లు ఈశ్వరమ్మ, మురళీమోహన్ నాథ్, ఎఎన్ఎమ్ లు, ఎంఎల్‌హెచ్‌పీలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగింది. తధుపరి ఎంపిడిఓ, పాతగుంట జిపిలో జరిగిన ఏకీకృత కుటుంబ సర్వే గ్రామసభలో పాల్గోని, అభ్యంతరాలు కలిగిన పౌరులు సంబంధిత సచివాలయంలో సంప్రదించవలసిందిగా సూచించడం జరిగింది. తధుపరి ఎంపిడిఓ, పాతగుంట జీపీలో జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమాలను సంధర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారిణి ధనలక్ష్మి, సచివాలయ సిబ్బంధి, హరిత రాయబారులు, పౌరులు పాల్గోనడం జరిగింది.



## కనకదాసు పీఠం ఏర్పాటుకు కృషి చేయండి

- ఎస్ కే రెడ్డి కుమార్ గౌడ్ విజ్ఞప్తి

తిరుపతి మే 19 మనం న్యూస్ : శ్రీవారి దర్శనార్థం కై విచ్చేసిన కర్ణాటక ముఖ్యమంత్రి పీకే శివకుమార్ ను కురుబ సంఘం అధ్యక్షులు రెడ్డి కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తిరుమలలో శ్రీ భక్త కనకదాసు పీఠంలో ఏర్పాటు కై తమ వంతు కృషి చేయాలని కోరారని ఆ ప్రకటనలో తెలిపారు . శుక్రవారంకర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను తిరుమల తిరుపతి కురుబ సంఘం అధ్యక్షులు రెడ్డి కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల లో శ్రీ కనకదాస పీఠం,సత్రాల నిర్మాణాలకు కృషి చేయాలని,ఎస్కే రెడ్డి కుమార్ గౌడ్ మరియు కుటుంబ సంఘం నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారని తెలిపారు.

## తోతాపురికి 18 చెల్లిస్తేనే రైతుకు గిట్టుబాటు!


- ప్రభుత్వ ప్రోత్సాహకం 4 ఇవ్వడం హర్షదాయకమే!!
- ఏపీ రైతు సంఘం,, మామిడి సంక్షేమ సంఘం..




తిరుపతి జూన్ 19 మనం న్యూస్: తోతాపురి మామిడికి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం లాగే రు4 ప్రోత్సాహకం గా అందజేయడం హర్షదాయకమేనని కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రైతన్న ఆదుకునేందుకు ప్రోత్సాహకాన్ని రు 6 కు పెంచాలని ఏపీ రైతు సంఘం,, మామిడి రైతు సంఘం డిమాండ్ చేశాయి. శుక్రవారం తిరుపతి రైతు సంఘం కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు, మామిడి రైతు సంఘం నాయకులు డా. టి.జనార్ధన్, తిరుపతి రైతు సంఘం అధ్యక్షుడు జి.మునిరత్నం,లు మాట్లాడుతూ ఈ సంవత్సరం తోతాపురికి రు18 (12+6) చెల్లిస్తే తప్ప రైతుకు గిట్టుబాటు కాదని పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 40 వేల మంది మామిడి రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం జిల్లా యంత్రాంగం మద్దతు ధర కల్పించి అమలు జేసే విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత సంవత్సరం( 8 + 4) రు 12 నిర్ణయం చేస్తే ప్రభుత్వం నాలుగు రూపాయలు ప్రోత్సాహకం చొప్పున రు190 కోట్లు జమ చేసినా , ఫ్యాక్టరీలు, రాంపులు నుండి రు8 జమ చేయకపోవడం వల్ల రు250 కోట్ల పైగా నష్టపోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం సైతం తొలుత కిలోకు రు7.5 చెల్లించాలని జిల్లా యంత్రాంగం ప్రకటించినా ప్రస్తుతం రు 7,.6 ,5 ల కు తగ్గిస్తూ కొనుగోలు చేస్తున్నా ప్రభుత్వం, జిల్లా అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని దుయ్యబట్టారు. రాంపుల్లో సైతం ఫ్యాక్టరీ ధర అమలు చేయాల్సి ఉండగా రు3,,4 కు కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ నేతల ప్రాపకం వున్న రైతులకే పర్మిట్లు ఇవ్వడం దుర్మార్గమని ఫలితంగా క్యూ లైన్లల లో కాయలు కుల్ల పెట్టుకోలేక చివరకు రాంపులకు కారు చౌకగా సరఫరా చేయడం తంతుగా

2లో

## ముఖ్యమంత్రిని కలిసిన రాళ్ళబూదుగూరు యూనిట్ ఇంచార్జ్



శాంతిపురం మండలం జూన్ 19 మనం న్యూస్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో రాళ్ళబూదుగూరు యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మణి గురువారం కలిశారు.ఈ సందర్భంలో రాళ్ళబూదుగూరు నందు శ్రీ కోదండ రామస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను గురించి వివరించారు.ఇంకా ఆలయంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామం లో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను మరియు మైనార్టీలకు షాధి మహల్ నిర్మాణం కోసం వినతిపత్రం అందించినట్టు తెలిపారు.ఈ విషయం పై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు అని యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మణి తెలిపారు.

## కోలా ఆనంద్ ముందస్తు జన్మదిన వేడుకలు.



శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో ఘనంగా పుట్టినరోజు 20వ తేదీని పురస్కరించుకుని పేదలకు పలుచోట్ల అన్నదానాలు, లోబావి సెంటర్లో మహిళలకు పసుపు, కుంకుమ మరియు చీరలు పంపిణీచేశారు.పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, పెన్సిలు, పాడ్స్ వస్తుసామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రజల్లో పెరిగిన నమ్మకం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువచ్చారని అన్నారు. సంక్షేమం అనే పదం వినగానే ముఖ్యమంత్రి గుర్తుకు వచ్చేలా పలు ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారని కొనియాడారు. చిత్తూరు జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్నందుకు తాను జిల్లా వాసిగా గర్వపడుతున్నానని తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం సుమారు 64 లక్షల మందికి సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తోందని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమం కోసం రోజుకు 18 గంటల పాటు శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు రాకపోయినా, ప్రస్తుతం వందలాది కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు.

గత రెండేళ్లలో చిత్తూరు జిల్లాలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని తెలిపారు. ముఖ్యంగా మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందని, గత ఏడాది మామిడి రైతులకు రూ.200 కోట్ల సబ్సిడీ అందించగా, ఈ ఏడాది కూడా కిలోకు రూ.4 ప్రోత్సాహకాన్ని ప్రకటించి రైతులకు భరోసా కల్పించిందని పేర్కొన్నారు.

చిత్తూరు జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం గత రెండేళ్లలో సుమారు రూ.4,000 కోట్ల నిధులు కేటాయించబడినట్లు తెలిపారు. సంజీవని వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తొలిసారిగా కుప్పంలో ప్రవేశపెట్టారని, కృష్ణా జలాలను కుప్పంకు తరలించే కార్యక్రమం కోసం సుమారు రూ.3,000 కోట్లు వ్యయం చేశారని వెల్లడించారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తూ, ముఖ్యంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సేవలను ప్రశంసించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో కూడా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు మరింత మేలు జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక సారాంశ సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ మాట్లాడుతూ

రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ రోజు చిత్తూరు జిల్లాలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది

గత రెండు సంవత్సరాలుగా ప్రజలకు మరింత చేరువగా ఉండాలని, ప్రజల నుంచి వచ్చే సమస్యలను తెలుసుకుని వాటికి సరైన పరిష్కారం చూపాలని, ప్రభుత్వ అధికారులు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి అనే లక్ష్యంతో మేము కృషి చేస్తున్నామన్నారు. ఈ ఆలోచనతోనే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.

చిత్తూరు జిల్లాలో గత రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమాల ద్వారా సుమారు 75 వేల మంది ప్రజలు నేరుగా మంత్రులను కలిసి తమ సమస్యలను తెలియజేసే అవకాశం పొందారన్నారు. అందులో అనేక సమస్యలనుపరిష్కరించగలిగామన్నారు. ఇంకా చేయాల్సిన పని చాలా ఉందని అందుకే ఈ వేదిక ద్వారా ప్రజలకు ఒక హామీ ఇస్తున్నానన్నారు.రానున్న సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత చేరువగా ఉంటామని ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అనే తేడా లేకుండా మెరుగైన రహదారులు, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ, నాణ్యమైన మౌలిక వసతులు కల్పించే దిశగా పనిచేస్తున్నామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) ద్వారా సుమారు రూ.160 కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. అదేవిధంగా రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) ద్వారా సుమారు రూ.82 కోట్ల వ్యయంతో కొత్త రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందన్నారు.

## తోతాపురికి 18 చెల్లిస్తేనే రైతుకు గిట్టుబాటు!

(మొదటి పేజీ తరువాయి)

మారిందన్నారు.ఫ్యాక్టరీలు,ర్యాంపుల వద్ద కచ్చితంగా ధరల పట్టిక ప్రదర్శించి ఉద్యాన శాఖ అధికారుల పర్యవేక్షణలో కాయలు సరఫరా జరగాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఫ్యాక్టరీలకు సరఫరా చేసిన 1 లక్ష టన్నులకు కూడా ప్రభుత్వ ప్రోత్సాహకం అందజేయాలని వారు కోరారు. మామిడి రైతుల సమస్య శాశ్వత పరిష్కారం కోసం మామిడి బోర్డ్ ఏర్పాటు చేసి రైతులను భాగస్వాములు చేసి సీజన్ మునుపే ధరలు నిర్ణయించి రైతులకు అన్ని విధాల ఆదుకునేటట్టుగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు...ఈ సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు,, బాలకృష్ణ,, రైతుసంఘం చిత్తూరు నేత, శివారెడ్డి,, తిరుపతి ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.. కనకదాసు పీఠం ఏర్పాటుకు కృషి చేయండి

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

నిరంతరం పోరాడుతున్న నాయకుడు, ప్రజాస్వామ్య బలోపేతం కోసం ఆయన చేస్తున్న కృషి దేశ ప్రజలకు ఆదర్శప్రాయం"ఆయనను దేశ ప్రధానిగా చూడడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వర రావు, దేశయ్య, పుత్తూరు రూరల్ మండలాధ్యక్షులు కేశవులు, వడమాలపేట మండలాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పుత్తూరు పట్టాణాధ్యక్షుడు ఉమశంకర్, కుమార్, సుధా, పళని కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం!

- మామిడి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేసిన చంద్రబాబుకు కృతజ్ఞతలు!



పూతలపట్టు జోన్ 19 మనం న్యూస్:రైతుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మామిడి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేసిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సుబ్బారెడ్డి హర్షంవ్యక్తం చేశారు.శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూమామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం తోతాపురి మామిడి రైతులకు కిలోకు రూ.4 ఆర్థిక సహాయం అందించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు పెరుమాళ్ల సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మామిడి రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి ఈ కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, మామిడి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం వల్ల వేలాది మంది మామిడి రైతు కుటుంబాలకు ఊరట లభిస్తుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెరుమాళ్ల సుబ్బారెడ్డి అన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

- నెహ్రూ మునిసిపల్ హైస్కూల్‌లో మెగా గంజాయి నిర్ధారణ పరీక్షలు.
- యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యం.
- డ్రగ్స్ వినియోగంపై అవగాహనతో పాటు కౌన్సిలింగ్ కార్యక్రమాలు.
- “డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా” లక్ష్యంతో పోలీసుల నిరంతర ప్రత్యేక చర్యలు.



తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో తిరుపతి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ భక్తవత్సలం గారి ఆధ్వర్యంలో యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా తిరుపతి నగరంలోని నెహ్రూ మునిసిపల్ హైస్కూల్‌లో మెగా గంజాయి నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు.తిరుపతి సబ్ డివిజన్ పరిధిలోని ఈస్ట్, వెస్ట్, అలిపిరి మరియు ఎస్వీయూ పోలీస్ స్టేషన్ల సిబ్బంది సమన్వయంతో మొత్తం 300 మంది విద్యార్థులకు బయో-చెక్ కిట్ల ద్వారా గంజాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్ వారీగా పరీక్షల వివరాలు ఇలా ఉన్నాయి: ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 84 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, అందరి ఫలితాలు నెగెటివ్‌గా నమోదయ్యాయి.అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 93 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, ఇద్దరు విద్యార్థులు పాజిటివ్‌గా గుర్తించబడ్డారు.వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 87 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, అందరి ఫలితాలు నెగెటివ్‌గా నమోదయ్యాయి.ఎస్వీయూ పోలీస్ స్టేషన్ పరిధిలో 36 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, అందరి ఫలితాలు నెగెటివ్‌గా నమోదయ్యాయి.పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన విద్యార్థులకు సంబంధిత నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు, వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు చేపట్టారు.అలాగే, శుక్రవారం స్థానిక మున్సిపల్ నెహ్రూ మైదానంలో మత్తు పదార్థాల వినియోగానికి అలవాటు పడిన వ్యక్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి ఈస్ట్ సబ్ డివిజన్ పోలీసులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ వారితో ప్రత్యేక ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా తిరుపతి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ, “గంజాయి రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మొదటిసారి తప్పు చేసిన వారికి అవగాహన కల్పించి కౌన్సిలింగ్ అందిస్తాం. అయితే రెండోసారి మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకరమైన అలవాటని, యువత తమ లక్ష్యాలపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.

# మామిడి రైతులకు రూ 4 సబ్సిడీ ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కింది..

- చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే. మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ చైర్మన్ టిడిపి నాయకులు..



బంగారుపాళ్యం జూన్ 19 మనం న్యూస్. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు కష్టాలను తెలుసుకొని మామిడి రైతులకు సబ్సిడీ కింద 4.రూపాయలు ప్రభుత్వమే అందిస్తుందని శుక్రవారం పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్. మార్కెట్ చైర్మన్ భాస్కర్ నాయుడు. మండల పార్టీ అధ్యక్షులు np ధరణి నాయుడు. తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు np. జయప్రకాష్. యాదమూరి మండల పార్టీ అధ్యక్షులు. మార్కెట్ చైర్మన్ చిత్ర నాయుడు. తవణంపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి. మాజీ సర్పంచి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు సర్పంచ్ అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు. మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు భారీగా తరలివచ్చి మార్కెట్ యార్డ్ సమీమున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రైతులు కష్టాలు తెలుసుకొని అడక్కు ముందే సబ్సిడీ కింద 4. రూపాయలు ఇచ్చిన ఘనత ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే తగ్గిందని అన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం రైతుల కోసం నాలుగు రూపాయలు ఇచ్చారని గుర్తు చేశారు. రైతు కష్టాలు తెలుసుకున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి అని సమావేశంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళి మోహన్ రైతులకు తెలిపారు. గత ప్రభుత్వంలో వైసిపి రైతుల గురించి పట్టించుకోకూడదు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతు కష్టాలు తీసుకోకుండా బంగారు పాల్యం కి వచ్చి షో చూపించి మామిడికాయలు రోడ్డుపైన వైసీపీ పార్టీ నాయకులు పోసి నష్టం కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు లతా. చిత్ర. గీత. దేవాని. అనురాధ. సుబ్రహ్మణ్యం. రఘు. తెలుగుదేశం పార్టీ బంగారుపాలెం ఉపాధ్యక్షులు లోకల్ నాయుడు. సూరి. సింగల్ విండోఅధ్యక్షులు హేమచంద్ర నాయుడు. పలువురు తులసి పార్టీ నాయకులు కార్యకర్తలు



## ఘనంగా కూటమి విజయోత్సవ సభ.

- .సభకు హాజరైన ప్రముఖ నేతలు.

శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్:కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయిలో ‘కూటమి విజయోత్సవ సభ’ అత్యంత ఘనంగా నిర్వహించారు. మహాసభకు నియోజకవర్గ పరిధిలోని కూటమి శ్రేణులు, వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభలో తిరుపతి తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షురాలు, టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి , తుడా చైర్మన్, తిరుపతి పార్లమెంట్ టిడిపి జనరల్ సెక్రటరీ డాలర్స్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర, పార్లమెంట్, జిల్లా,నియోజకవర్గ స్థాయి కూటమి ముఖ్య నాయకులు అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ఈ రెండేళ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనియాడారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాబోయే రోజుల్లో శ్రీకాళహస్తిని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. సభకు తరలి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.


## పాఠశాలల బస్సుల భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీ



శాంతిపురం మండలం జూన్ 19 మనం న్యూస్:చిత్తూరు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతిపురం మండల పరిధిలో నడుస్తున్న పాఠశాల మరియు కళాశాల బస్సుల భద్రతా ప్రమాణాలపై గురువారం ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతిపురంలోని టైలర్స్ పాఠశాల మైదానం నందు మండలంలోని అన్ని స్కూల్, కాలేజీ బస్సులను రప్పించి వాహనాల ఫిట్‌నెస్, భద్రతా పరికరాలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన పత్రాలు, అత్యవసర భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. అలాగే వాహన యజమానులు మరియు డ్రైవర్లకు విద్యార్థుల భద్రత విషయంలో పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించి తగిన సూచనలు చేయడం జరిగింది.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ నిబంధనలు మరియు ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించడమైనది.నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత విద్యా సంస్థల యాజమాన్యాలు మరియు వాహన డ్రైవర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని రాళ్ళబూదుగూరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఐ. నరేష్ హెచ్చరించారు.

## సోమలలో ఎమ్మెల్యే పర్యటన

సోమల జూన్ 19 మనం న్యూస్:పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమల లో శుక్రవారం పర్యటించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత పిఏ మునతుకారం తండ్రి ఇటీవల మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెంగళూరు సాంబశివయ్య మాజీ ఎంపీటీసీ రమణయ్య మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు అమాస మోహన్ నాగేశ్వరరావు చింతల వారి పల్లి వెంకటరమణ తోపాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.









## డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

కుప్పం జూన్19 మనం న్యూస్:ఎస్వి మూనివర్సిటీ విడుదల చేసిన ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీకళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్ పర్సన్ శాంతానాగరాజ్ తెలిపారు. బి కాం సి ఏ నందు ఎస్ ఉమ9.09 ,ఎం నమిత - 8.92 ,బిఎస్సి చే నందు ఎం. స్వర్ణ 9.02 , ఆర్ పావని - 8.83 , బి సి ఏ నందు ఎం ధరణి - 8.68 , వి హేమలత8.45 , బి బి ఏ నందు హేమలత - 8.51 , ఆర్ దేవవర్షిని8.03 , బిఎస్సి సి ఎస్ నందు జె. భరత్ 8.48 ఇమాస్ 8.19మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలోర్యాంకులుసాధించారనితెలిపారు. అదేవిధంగా మేనేజిరియల్ అకౌంటింగ్ నందు ఒకరు, అడ్వాన్స్డ్ కార్పొరేట్అకౌంటింగ్ నందు ఒకరు, 10కి 10 పాయింట్స్ సాధించారు. ఈ అత్యుత్తమఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజ్, వైస్ చేర్మేన్ సాగర్ రాజ్ ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాణిపాక నిత్య అన్నదాన ట్రస్ట్ కి లక్ష విరాళం



పూతలపట్టు జూన్ 19 మనం న్యూస్: శ్రీ స్వయంబు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదానకి దాత రవీంద్రారెడ్డి 1,00,116రూపాయలు కుటుంబ సభ్యులు శుక్రవారం విరాళం అందించారు. తిరుపతి వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

## విధ్వంసం నుండి వికాసానికి కూటమిపాలనతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు.

- అర్హులైనప్రతి ఒక్కరికి మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తాం.
- ఎమ్మెల్యే నల్లారి కిషన్ కుమార్ రెడ్డి.



పీలేరు జూన్ 19మనం న్యూస్: పీలేరుపట్టణం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి సంక్షేమం - సూపర్ సిక్స్ సూపర్ హిట్" విజయోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కేవలం ఐదు కేసులు పెడితే చాలు పీలేరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ మొత్తం ఖాళీ అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కానీ అలాంటి కక్ష సాధింపు చర్యలు,స్వభావం కూటమి ప్రభుత్వానికి లేదని మేము ప్రజాబలంతోనే గెలవాలని నమ్ముతాం. నిజాయితీ రాజకీయాలతోనే ముందుకు పోతున్నామని ఆయన పేర్కొన్నారు.వైసీపీ నాయకులకు అభివృద్ధి అంటే తెలియదని, 'దోచుకో దాచుకో' విధానంతో రాష్ట్రాన్ని దివాలా తీయించారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడంతో యువతీ యువకులకు, నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని తెలిపారు.విధ్వంసం నుండి వికాసానికి.శిథిలాల నుంచి శిఖరాలకు నవ్యాంధ్ర నుంచి స్వర్ణాంధ్రకు రెండేళ్ల కూటమిపాలన తీసుకెళ్లిందని నిండైన సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిరునామాగా నిలిచి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందనిఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.వైసీపీ అక్రమ కేసులకు భయపడని కార్యకర్తలే మన బలం. అలాంటి కార్యకర్తల త్యాగాలతో వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని కాపాడుకుందాం. ప్రజలకు సేవ చేసే చంద్రబాబు పాలనకు, కూటమి పార్టీకి అండగా నిలబడదామని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోనియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సింగల్ విండో అధ్యక్షులు, కూటమి నాయకులు,అధ్యక్ష కార్యదర్శులు అనుబంధ సంఘాలు ప్రజాప్రతినిధులు,పలు శాఖల అధికారులు, అనధికారులు, మహిళలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముగ్గురు తమిళనాడుకు చెందిన అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్

- 27 లక్షల 80000 విలువ గల సొత్తు స్వాధీనం



బంగారు పాల్యం జూన్ 19 మనం న్యూస్:పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం పోలీసులు బంగారుపాలెం మరియు పలమనేర్ పరిసర ప్రాంతాల్లో వరుస ఇంటి దొంగతనాలు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ ప్రభాకర్అరెస్టు అయిన వారి నుండి 181.5 గ్రాముల బంగారం,307 గ్రాముల వెండి,2.5 లక్షల విలువ గల కారు,50 వేలు విలువ గల స్కూటీ మొత్తం 27,80,000 రూ విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారుముద్దాయిల వివరాలు తమిళనాడు రాష్ట్రం వానియంబాడీ కి చెందిన ఆర్.గాడ్విన్ మోసెస్@గాడిష్,ఎస్. మురుగన్,వి.విఘ్నేష్ లు బంగారుపాళ్యం,పలమనేరు పరిసర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడ్డారు వీరిపై ఆంధ్రప్రదేశ్ లో 6 కేసులు అలాగే తమిళనాడు రాష్ట్రంలో 6 కేసులు ఉన్నాయిఆంధ్రాలో జరిగిన 6 దొంగతనాలకు సంబంధించిన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ ప్రభాకర్ తెలిపారువివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారుకేసులో పాల్గొన్న ఎస్సై ప్రసాద్,పలమనేరు ఏ ఎస్సై శ్రీనివాసులు,ఐ టి పార్టీ అశోక్,కానిస్టేబుల్ లు గురురాజ్,సీనప్ప గౌడ్ లకు నగదు బహుమతి ప్రధానం చేశారుకేసును త్వరగతిన చేధించినందుకు బంగారుపాళ్యం పోలీసులను ఎస్పీ తుషార్ డూడి అభినందించారుఈ కార్యక్రమంలో సిఐ కత్తి శ్రీనివాసులు, ఎస్సై ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## వాడిన ఖాళీ గోనె సంచుల ఈ-వేలం



తిరుపతి(టిటిడి), జూన్ 19, మనం న్యూస్:టిటిడి ఆలయాలలో 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు మూడు రకాల వాడిన ఖాళీ గోనె సంచులను "రేట్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన" విక్రయించేందుకు ఈ-వేలం నిర్వహించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా యాక్షన్ ఐడి నెం. 26083 కింద 2026 జూన్ 30న ఈ-వేలం జరగనుంది. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు రూ.75,000/- ఈఎండీ చెల్లించాలి.వివరాలకు కొనుగోలు పోర్టల్ ను సందర్శించవచ్చు. అలాగే టిటిడి జనరల్ మేనేజర్ (వేలాలు) కార్యాలయాన్ని ఫోన్: 0877-2264429 లేదా టిటిడి ఈ-మెయిల్: ద్వారా సంప్రదించవచ్చు.

## శ్రీదేవి భూదేవివరదరాజుల స్వామి ఆలయంలో ముగిసిన కుంభాభిషేకం మండల పూజ!



పూతలపట్టు జూన్19 మనం న్యూస్:పూతలపట్టుశ్రీదేవి భూదేవి సమేత వరదరాజస్వామి వారి కుంబాభిషేకం, మండల పూజ గురువారం సాయంత్రం 7:00 గంటలకు అంగరంగ వైభంగా జరిగింది. పుణ్యావాచనం, కళశారాధన, లగుపూర్ణహుతి, హారతి, తీర్తప్రసాద వినియోగము జరిగింది అని ఆలయ ధర్మకర్త మల్లికార్జున శెట్టి ఆలయప్రధాన అర్చకులు నరసింహ స్వామి తెలిపారు. అదేవిధంగావ శుక్రవారం ఉదయం పుణ్యావాచనము, కళశారాధన, అభిషేకం, హోమాలు, పూర్ణాహుతి, తీర్తప్రసాదవినియోగము జరిగిందన్నారు పూజా కార్యక్రమానికి మండల నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే తమ కోరికలు తీర్చమని శ్రీదేవి భూదేవి వరదల స్వామికి పూజన్నది పెంచే స్వామివారి తీర్థ ప్రసాదం అందుకున్నారు. ప్రధాన అర్చకులు నరసింహస్వామి శ్రీదేవి భూదేవి వరదరాజల స్వామికిప్రత్యేక అలంకరణ చేసి సూపరులకు కనువిందు చేసే విధంగా అలంకరించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష - రూ.6లక్షల జరిమానా

- తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి



తిరుపతి క్రైమ్, జూన్ 19, మనం న్యూస్:ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 34/2019 కేసులో ఈ ముద్దాయి పెరుమాళ్లపల్లి బీటు, టీఎన్ పాళెం సెక్షన్, తిరుపతి రేంజ్ పరిధిలోని ఇంజినీరింగ్ కాలేజీ బాయ్స్ హాస్టల్ సమీపంలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, తిరువన్నామలై జిల్లా పోలూరు తాలూకా, మాటకనూరు గ్రామానికి చెందిన రామన్ దొరైరాజ్, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.....

## వెలుగు సంస్థ నందు వైద్య బృందం హెచ్ఐవి స్క్రీనింగ్ టెస్ట్ శిబిరం



మదనపల్లె, జూన్ 19,మనం న్యూస్:మదనపల్లె మండలం అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు బొమ్మనచెరువు వైద్య బృందం హెచ్ఐవి స్క్రీనింగ్ టెస్ట్ శిబిరాన్ని ఏర్పాటు చేసారు. శుక్రవారం వెలుగు సంస్థకు బొమ్మనచెరువు వైద్య బృందం మెడికల్ ఆఫీసర్ మహమ్మద్ ఫర్హాన్,శ్రావణి,కనకమ్మ రెడ్డి కుమారి ఆశ వర్కర్,నిస్సి గ్రేసీ ఆశ వర్కర్ దివ్యాంగులకు వృద్ధులకు మరియు సిబ్బంది కి దాదాపు 123 మందికి హెచ్ఐవి స్క్రీనింగ్ టెస్ట్ చేయడం జరిగింది.మహమ్మద్ ఫర్హాన్ మాట్లాడుతూ హెచ్ ఐ వి శరీరంలోని రోగనిరోధక శక్తిని క్రమంగా బలహీనపరుస్తుందని, దీని ద్వారా తరుచుగా జ్వరాలు,దగ్గు , విరేచనాలు రావడం బరువు తగ్గడం,క్షయ వ్యాధి,చర్మ వ్యాధులు నోటి పుండ్లు రావడం మెదడు మరియు నాడి వ్యవస్థ పై ప్రభావం చూపి జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది.దీని నివారణకు రక్త మార్పిడి ముందు రక్తాన్ని పరీక్షించాలని ఒకే సూదిని పలుగురు ఉపయోగించకూడని, గర్భిణీ మహిళలకు హెచ్ ఐ వి పరీక్షలు చేయించాలని తెలిపారు. ప్రస్తుతం హెచ్ ఐ వి కు పూర్తిగా నివారణ లేకపోయినా ఏఆర్ టి మందులు క్రమంగా వాడితే హెచ్ఐవి ఉన్న వ్యక్తులు చాలా సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ మహమ్మద్ ఫర్హాన్,పి. శ్రావణి,కనకమ్మ ఏఎన్ఎం రెడ్డి కుమారి ఆశ వర్కర్,నిస్సి గ్రేసీ ఆశ వర్కర్,వెలుగు సెక్రటరీ ఎం ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,వెలుగు ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి,సోషల్ వర్కర్ గీత,ఏఎన్ఎం గీతాంజలి,సిబ్బంది , దివ్యాంగులు వృద్దులు పాల్గొన్నారు.

## కనకదాసు పీఠం ఏర్పాటుకు కృషి చేయండి

- ఎస్ కే రెడ్డి కుమార్ గౌడ్ విజ్ఞప్తి



తిరుపతి మే 19 మనం న్యూస్ : శ్రీవారి దర్శనార్థం కై విచ్చేసిన కర్ణాటక ముఖ్యమంత్రి పీకే శివకుమార్ ను కురుబ సంఘం అధ్యక్షులు రెడ్డి కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తిరుమలలో శ్రీ భక్త కనకదాసు పీఠంలో ఏర్పాటు కై తమ వంతు కృషి చేయాలని కోరారని ఆ ప్రకటనలో తెలిపారు . శుక్రవారంకర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను తిరుమల తిరుపతి కురుబ సంఘం అధ్యక్షులు రెడ్డి కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల లో శ్రీ కనకదాస పీఠం,సత్రాల నిర్మాణాలకు కృషి చేయాలని,ఎస్కే రెడ్డి కుమార్ గౌడ్ మరియు కుటుంబ సంఘం నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారని తెలిపారు.

## అమ్మవారి సేవలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, సూపరింటెండెంట్, ముని చెంగల్రాయులు, విజివో గిరిధర్, ఏవిఎస్వో రాధాకృష్ణ, ఇన్స్పెక్టర్ ప్రసాద్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## విద్యార్థుల శ్రేయస్సు ముఖ్యం

- రిడో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి ఐలా ఈశ్వరయ్య
- కమ్యూనికేషన్స్ స్కిల్స్ బుక్స్ మరియు జామెంట్రీ బాక్స్ల వితరణ...

గుర్రంకొండ,జూన్ 19,మనం న్యూస్:చెర్లోపల్లి ఉన్నత పాఠశాల యందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు కమ్యూనికేషన్ స్కిల్స్ బుక్స్ ఉచితముగా పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలమంగమ్మ మాట్లాడుతూ రెండో సేవా సంస్థ విద్యార్థుల శ్రేయస్సు కోరి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అందులో భాగంగానే గత సంవత్సరము కూడా మనకు చాలామంది విద్యార్థులు విద్యార్థులకు అనేక పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ప్రస్తుతము 10 తరగతి చదువుతున్న 30మంది విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ లో పంపిణీ చేశారు.అదేవిధంగా డాక్టర్ పట్టాభిరామ్ రచించిన కమ్యూనికేషన్ స్కిల్స్ బుక్స్ ను కూడా విద్యార్థుల శ్రేయస్సుకోరి పంపిణీ చేయడం జరిగింది.ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి రిడో సేవా సంస్థను ప్రత్యేక అభినందిచ్చారు. అనంతరం రిడో స్వచ్చంద సంస్థ ప్రధాన కార్యదర్శి ఐలా ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు పుస్తక పఠనము పాటించాలని తెలియపరిచారు. పుస్తకము మీకు ఏమీ తెలియపరుస్తుందంటే " తల వంచి నన్ను చూడు నిన్ను తలెత్తుకునేలా చేస్తాను" అని సంకేతకమిస్తుంది.దీనిని చక్కగా ప్రతి ఒక్కరూ పాటిస్తే మీరు అనుకున్న లక్ష్యం అతి సునాయాసంగా చేరుకుంటారు. నిరంతరముగా పుస్తక పఠనము చేయడం వలన మీరు పరిపూర్ణ పరిజ్ఞానవంతులుగా తయారు కావడానికి వీలవుతుంది.మొబైల్ కు ఫేస్బుక్కు దూరం అవ్వండి పుస్తకానికి దగ్గరవ్వండి మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది.ఈ కార్యక్రమములో త్రినాథ రావు,రెడ్డి శేఖర్ గారు, ఆనంద్,చక్రనాథ రెడ్డి,మదన్ మోహన్ మొదలగువారు పలు సూచనలు చేశారు.

## తిరుపతిలో కాల్ మనీ కలకలం!

- కృష్ణ చైతన్య వేధింపుల నుండి కాపాడండి!
- బాధితుడు అరుణ్ కుమార్



తిరుపతి ( మనం న్యూస్ ): ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరోసారి కాల్ మనీ కలకలం రేపింది. తిమ్మి నాయుడుపాలెం, బృందావన్ అపార్ట్మెంట్స్ లోని అరుణ్ కుమార్ తిరుపతిలో కార్ డెకర్స్ యాక్సరీస్ షాప్ నిర్వహిస్తున్నాడు .ఇందులో భాగంగా 2019 లో కృష్ణ చైతన్య యాదవ్ నుండి నాలుగు లక్షల 50 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాన్నరు. ఆ అప్పుకు గాను ఇప్పటికీ 11 లక్షల 79,000 చెల్లించానని తెలిపారు..కానీ తనకు ఇవ్వాల్సిన డాక్యుమెంట్స్ ఇవ్వకుండా.. భూమన అభినయ రెడ్డి పేరు చెప్పి తనను భయపెడుతూ,అదనంగా 18 లక్షల రూపాయలు,పది రూపాయల వడ్డీ చొప్పున చెల్లించాలని బెదిరిస్తున్నాడని వాపోయారు.శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో బాధితుడు మాట్లాడుతూ . శ్రీ సాయి గార్డెన్స్ లో ఉన్న తన ఆస్తి పత్రాలను మరియు ,నాలుగు ఖాళీ చెక్కులను చైతన్య యాదవ్ బలవంతంగా తీసుకున్నాడని,2025 నవంబర్లో మెరీడియన్ హోటల్ కు పిలిపించి బెదిరించి మళ్ళీ ఖాళీగా ఉన్న 100 రూపాయల స్టాంప్ పేపర్లపై, ప్రామిసరీ నోట్లపై బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని వాపోయాడు . మార్చి నుండి ఇప్పటివరకు మొత్తం 26 లక్షల రూపాయల కట్టాలని లేని పక్షంలో నిన్ను నీ కుటుంబాన్ని లేకుండా చేస్తామని నిత్యం ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని మీడియా ముందు తన ఆవేదనను వ్యక్త పరచాడు . మొన్నటి రోజు అనగా జూన్ 17 వతేది తన షాపుకు వచ్చి దౌర్జన్యానికి పాల్పడి, అక్కడ పనిచేసే కార్మికులను బయటకు గెంటివేసి,షాపుకు తాళం వేసి,తాళాలను లాక్కొని వెళ్లిపోయారని తెలిపారు .ఈ కాల్ మనీ దందా ను తిరుపతి ఎస్పీ దృష్టికి తీసుకెళ్తున్నానని, కృష్ణ చైతన్య యాదవ్ నుండి తనకు ప్రాణహాని ఉందని, అతని బారి నుండి తనను.. తన కుటుంబాన్ని కాపడాలని.. తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని పత్రిక ముఖంగా వేడుకుంటున్నానని అన్నారు .ఈ విషయమై పోలీసులు కృష్ణ చైతన్య యాదవ్ పై తగు చర్యలు తీసుకొవాలని కోరారు

## కూటమి ప్రభుత్వం పై మండిపడ్డ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ద్రాక్షాయని

- కూటమి ప్రభుత్వానికి ప్రజలే త్వరలోనే బుద్ధి చెబుతారు రాష్ట్ర మహిళా కార్యదర్శి హౌసింగ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ ద్రాక్షాయిని



వెదురు కుప్పం. మనం న్యూస్ జూన్ 19: కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళ ప్రధాన కార్యదర్శి ,మాజీ హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ ద్రాక్షాయిని అన్నారు శుక్రవారం పెనుమూరు మండలంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అరాచక పాలన పతనమయ్యే రోజులు తొందరలో ఉందని అన్నారు.హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడిన తీరు సరికాదని అన్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాటలకు మీరే కదా కీలకమైన పదవిలో అది హోంమంత్రి లో ఉండి వాడు వీడు అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజకీయంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని అన్నారు. మీరు మాట్లాడితే శ్రీరంగ నీతులు మేము మాట్లాడితే బూతులు అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు అందరూ గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రజలు పట్టం కట్టి కూటమి ప్రభుత్వాన్ని త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన గురు ప్రసాద్



రామసముద్రం జూన్ 19 మనం న్యూస్ :రామస ముద్రం మండలం చెంబకూరు గ్రామ పంచాయతీకి చెందిన గురుప్రసాద్ పని నిమిత్తం కోలారు జిల్లా శ్రీనివాసపురం నుండి స్వంత గ్రామానికి బైక్ పై వస్తుండగా శ్రీనివాసపురం తాలుక కల్లుకుంట గ్రామం వద్ద సోమవారం రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయమయ్యింది , విషయం తెలుసుకున్న అతని స్నేహితులు, కుటుంబ సభ్యులు వెంటనే శ్రీనివాసపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కోలారు జాలప్ప మెడికల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు, చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశాడని కుటుంబ సభ్యులు తెలిపారు, గురుప్రసాద్ ఆకస్మిక మరణం పట్ల గ్రామంలో విషాదం నెలకొంది,ఈ ఘటనతో అతని స్వగ్రామమైన చెంబకూరులో విషాదఛాయాలు అలుముకున్నాయి,గ్రామానికి పార్థివ దేహం రావడంతో తల్లి దండ్రులు, బంధువులు, స్నేహితులు కన్నీరు మున్నీరు అయ్యారు , స్నేహితులు చిన్న నాటినుండి అతనితో గడిపిన స్మృతులను తలుచుకుంటూ కన్నీటి పర్వం అయ్యారు , గురుప్రసాద్ అంత్యక్రియల్లో తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా వారి ఆవేదన గుండెల్ని పిండేసింది,ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కూటమి నాయకులు, గ్రామస్థులు, స్నేహితులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అతనికి కన్నీటి వీడ్కోలు పలికారు,గురు ప్రసాద్ మంచి క్రీడా స్ఫూర్తి ఉన్నదని అతని మరణం మమ్మల్ని కలిచివేసుందని గ్రామ పెద్దలు వాపోయారు.



## రైతులు జీవన ఎరువులు, పచ్చి రొట్టె పంటలు వేయండి= డాక్టర్ రామకృష్ణారావు.

● "పంట పొలాలను కాపాడుకుందాం రండి" కార్యక్రమం

రామచంద్రాపురం:రైతులు తమ పొలాలలో రసాయనక ఎరువులు పురుగు మందులు విచక్షణ రహితంగా వినియోగించడం వల్ల సారవంతంగా ఉన్న భూములు అన్ని కూడా నిస్సారమైపోతున్నాయని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని రాయల చెరువు గ్రామంలో రైతు సాధికారక సంస్థ సంస్థ, జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో పంట పొలాలను కాపాడుకుందాం రండి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనక ఎరువులకు ప్రత్యామ్నాయంగా "జీవన ఎరువులు, (అజోస్ ఫైరిల్లమ్, అజటో బాక్టర్., రైజోబియం, పి.ఎస్.బి., కె ఎస్. బి., మరియు పచ్చి రొట్టె పంటలు( జనుము, జీలుగ, పిల్లి పెసర,అలసంద వంటి పంటలను పండించాలని రైతులకు సూచించారు. రైతులు వేసవికాలంలో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రానికి పంపి వాటి ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు. పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా "జీవ సంబంధమైన పురుగు మందులను" పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు .*పంటలలో ఆశించే పురుగులు నివారణ చేసుకోవడానికి ఎటువంటి పురుగు మందులు పిచికారీ చేయకుండ రైతులు తమ పొలాల్లో ఎకరానికి 25 పసుపు రంగు జిగురు అట్టలు, 25 నీలి రంగు జిగురు అట్టలు,10 లింగాకర్షణ బుట్టలు పెట్టుకొని సమర్థవంతంగా పురుగులను నివారించుకోవచ్చని రైతులకు తెలియజేశారు. రైతులు "వ్యవసాయ యాంత్రీకరణ" వైపు మొగ్గు చూపాలని రైతు లను కోరారు. రైతు సాధికారిక సంస్థ డిపిఎం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ రైతులు ఉద్యానవన పంటలు, పండ్ల తోటలు మరియు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. *రైతులు బిందు సేద్యం మరియు తుంపర్ల సేద్యం అవగాహన పెంచుకొని ఉద్యానవన పంటలను సాగు చేయాలని రైతులకు కోరారు. రైతులకు ఖరీఫ్ 2026 లో పి. ఎం. డి. ఎస్. విత్తన కిట్లు, ఒక కిట్టు 10 కేజీలు ధర 650/- చొప్పున రైతులకు పంపిణీ చేస్తున్నామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సాధికారిక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన)గా శ్రీ ఆర్ల శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ.



తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు ఉదయం 10.00 గంటలకు అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (పరిపాలన)గా శ్రీ ఆర్ల శ్రీనివాసులు అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.శ్రీ ఆర్ల శ్రీనివాసులు గతంలో తిరుపతి జిల్లాలో అదనపు ఎస్పీ (క్రైమ్స్)గా సమర్థవంతంగా సేవలందించారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన)గా నియమితులయ్యారు.పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు.తిరుపతి జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన)గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఆర్ల శ్రీనివాసులు తమ అనుభవం, నిబద్ధతతో జిల్లా పోలీసు పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తారని జిల్లా పోలీసు అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైకాపా సునీత సింగ్ కుమారుడిని పరామర్శించిన కాటంరెడ్డి పవిత్ర రెడ్డి



శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్. పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గులాబీ సునీత సింగ్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, ప్రస్తుతం స్థానిక ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి శ్రీ పవిత్ర రెడ్డి శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆమె అక్కడి వైద్యులతో మాట్లాడి, బాధితుడికి వైద్యం అందించాలని కోరారు.అదేవిదంగానే శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు సునీత సింగ్ కుమారునిపరామర్శించారు.కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్,సూర్య, మానస,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుక.



శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్:శ్రీ కాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గజన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద అయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్ లో ప్రధాని కావాలని కొబ్బరికాయలు కొట్టి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిరంతరం దేశ ప్రజల భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమిస్తూ నిత్య శ్రామికుడిలా ప్రతి సమస్యపై కష్టపడుతున్నటువంటి గొప్ప వ్యక్తి అని, వారి కుటుంబం ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. రాహుల్ గాంధీ గ ప్రజల మనిషని భవిష్యత్తులో భారత దేశ ప్రధాని అయి దేశాన్ని సుభిక్షంగా పరిపాలించగలరని ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు, మహేష్, అరుణ్, చరణ్, జోసెఫ్, సారధి తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా ప్రభుత్వ భూములు కబ్జా.....

# పట్టించుకోని రెవెన్యూ అధికారులు.

● అధికారంలో టిడిపి ప్రభుత్వమైతే నాకేం..... నన్ను అడిగేది ఎవరు....? ఆపే దమ్ము ఎవరుకుంది ....?

● హైకోర్టు ఆదేశాలు, నకిలీ పట్టాలు బూచిగా చూపి భూ ఆక్రమణకు పాల్పడుతున్న వైసిపి చోటాగాడు





రామచంద్రపురం; భూములు విలువలు పెరగడంతో పట్టా భూములు కోట్లాది రూపాయలు పెట్టి కొనలేక ప్రభుత్వ భూములు పై కన్నేసిన వైసిపి చోటే గాళ్లు యదేచ్ఛగా భూ కబ్జాలకు పాల్పడుతున్న సంఘటన తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండలం, అనుపల్లె రెవెన్యూ ఉప్పలివంక గ్రామంలో గుటక్కాయ స్వాహ జరుగుతున్నది. అనుపల్లె రెవెన్యూ లెక్క దాఖలాలో డీకేటీ పట్టాల వ్యవహారంలో అక్రమాలు జరిగాయని, గ్యాప్ ఏరియాలని, అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేదని, డీకేటి భూముల ఇంప్లిమెంటేషన్ కాలేదని, సరైన ఛాయాచిత్రాలు లేవని 411 నుండి 493 సర్వే నెంబర్ ల వరకు 2017 వ సంవత్సరంలో సుమారు 200 ఎకరాలను ఆర్ వో సి ఈ 4/1308 మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న డీకేటి భూములకు పట్టాలు రద్దు చేశారు. ఆ భూములను రెవెన్యూ అధికారులు రికార్డులలో ప్రభుత్వ భూములుగా మార్పు చేశారు. కానీ కొంతమంది రైతులు హైకోర్టును ఆశ్రయించి (స్టేటస్కో) యధాస్థితి మధ్యంతర ఆదేశాలను తెచ్చుకున్నారు. కానీ హైకోర్టు ఎలాంటి తీర్పు ఇవ్వకపోయినా..... కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నప్పటికీ......హై కోర్టు ( స్టేటస్కో) యధాస్థితి మధ్యంతర ఉత్తర్వులను అడ్డం పెట్టుకుని గుట్టలను కబ్జా చేస్తున్నారు. ఉప్పలివంక గ్రామానికి చెందిన ఎద్దుల నారాయణరెడ్డి పేరున 459/2 సర్వే నెంబర్లు ఎ 3.04 సెంట్లు కు నకిలీ పట్టా తయారు చేసుకుని దద్దనాల బండ సమీపంలో పశువులు, మేకలు, గొర్రెలు మేపుకొనే గుట్టకు వైసిపి చోటా ఎద్దుల కేశవులురెడ్డి కంచి వేసేందుకు పట్టపగలే జెసిబి తో కంపలు తొలగించి రాతి కూసాలతో కూడిన ఇనుపకంచెను ఏర్పాటు చేస్తున్నాడు. రెవెన్యూ అధికారులు జనాభా లెక్కల సేకరణ, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలలో పూర్తిస్థాయిలో నిమగ్నం కావడం.....అనుపల్లె రెవెన్యూ కు గత రెండేళ్లుగా గ్రామ రెవెన్యూ అధికారి లేకపోవడం అదునుగా చూసుకుని ప్రభుత్వ భూముల కబ్జాను సాగిస్తున్నారు. భూ అక్రమాలపై స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రద్దయిన డికెటి పట్టాలను, హైకోర్టు యధాస్థితి మధ్యంతర ఉత్తర్వులను బూచుగా చూపుతూ లక్షలాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారు. అధికారం టిడిపి ప్రభుత్వానిదైతే నాకేం..... నన్ను అడిగేది ఎవరు....? నా భూ ఆక్రములను అడ్డుకునేది ఎవరు....? అంటూ వైసిపి చోటా ఎద్దుల కేశవులరెడ్డి స్థానికులకు సవాల్ విసు రుతున్నాడని పలువురు బహిరంగ చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు వెంటనే గుట్టకు వేస్తున్న కంచెను తొలగించి, రెవెన్యూ రికార్డులను పరిశీలించి ఆ వైసిపి చోటాపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ మేరకు క్రిమినల్ నమోదు చేయాలని ప్రజలు, పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమణలను తొలగించి, కబ్జాదారులపై కేసులు పెడతాం.= తహశీల్దార్ యు మధుసూదన్ రావు అనుపల్లి రెవెన్యూలో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై వివరణ కోరగా గతంలో డీకేటి పట్టాలు రద్దయ్యాయి ఆ భూములను ప్రభుత్వ భూములుగా నమోదు చేశామని, 411 నుండి 493 సర్వేనెంబర్ భూములను ఎవరైనా కబ్జాలకు ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ యు మధుసూదన్ రావు, ఉప్పలివంక వద్ద గ్యాప్ ఏరియాలో గుట్ట పరంబోకు స్థలాలకు కంచ ఏర్పాటు చేస్తున్న విషయం నా దృష్టికి వచ్చింది. వెంటనే ప్రభుత్వ భూములు ఆక్రమణ తొలగించి, కబ్జాదారులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు

# ఆహార పదార్థాలలో నాణ్యతను పాటించండి

● డాక్టర్ యువ అన్వేష్.



ఆహార పదార్థాలలో నాణ్యతను పాటించాలని, లేని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి సూచనలతో కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని మల్టీ నేషనల్ రెస్టారెంట్ల లో ఆహార నాణ్యత పై ఫుడ్ సేఫ్టీ అధికారి మద్దిలేటి, వెటర్నరీ అధికారి గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, పారిశుదధ్య సిబ్బందితో కలసి శుక్రవారం తనిఖీలు నిర్వహించామని తెలిపారు. నగరంలోని మల్టినేషనల్ రెస్టారెంట్ వ్యాపార సంస్థలైన దామినోస్ రెస్టారెంట్ బాలాజీ కాలనీ, దామినోస్ రెస్టారెంట్ రేణిగుంట రోడ్,దామినోస్ రెస్టారెంట్,తిరుమల బైపాస్ రోడ్డు,కె ఎఫ్ సి VV మహల్ రోడ్డు, KFC, AIR బైపాస్ రోడ్ మెగడోనాల్డ్స్ రెస్టారెంట్ AIR బైపాస్ రోడ్ మరియు సబ్వేరెస్టారెంట్ తిరుమల బైపాస్ రోడ్డు లను తిరుపతి ఫుడ్ సేఫ్టీఆఫీసర్, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ వెటర్నటీ ఆఫీసర్ పారిశుద్ధ్య శాఖ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించడమైనది. ఇందులో మెగడోనాల్డ్స్ డ్స్ రేస్టారెంట్,దామినోస్ రెస్టారెంట్స్,సబ్వే రెస్టారెంట్ లు సరిఅయిన ప్రమాణలు పాటించుతూ ప్రజల వినియోగార్ధం విక్రయించు ఆహార పదార్థాల వ్యాపారం సరిగా నిర్వహించడం పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోని వ్యాపారాన్ని చేయడం గమనించడమైనది కానీ వారివద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థలను సరిఅయిన పద్దతిలో తడి, పొడి, మరియూ ప్రమాధాకర వ్యరదాలు గా వేరుచేయకుండా సరిఅయిన డబ్బాలలో నిలువ చేయక పోవడం వలన ఇన్ సానిటరీ కండిషన్ లో ఉండుట,సాలిడ్ వెస్ట్ మానేజ్మెంట్ రూల్స్ పాటించక పోవడం జరిగినది. భవాని నగర్ KFC రెస్టారెంట్, AIR బైపాస్ రోడ్డు నందలి KFC రెస్టారెంట్ లందు 17-6-2026 తేదీ బెంగుళూరు నుండి తెచ్చిన దాదాపు 684 కేజీల మరియూ 683 కేజీల చికెన్ సరిఅయిన రాక్ లలో ఉంచక రూమ్ ఫ్లోర్ పైన నిలువ చేసి అపరిశుభ్రమైన పరిస్థితిలో చెడు వాసన వేస్తూ ఉండి ప్రజావినియోగము నకు నిరూపయోగముగా ఉన్నట్లు గమనించడం మైనది అదే రెండు KFC రెస్టారెంట్ లందు కొన్ని ఆహారప దార్దాల ప్యాకింగ్ లపై MRD లేబల్స్ వేయలేదు స్టోర్ రూములు సరిఅయిన పద్ధతిలో నిర్వహించక పోవడం, మరియూ వాటర్ టాప్స్ లీక్ అవ్వడంవలన స్టోర్ రూంవద్ద నీరు నిలిచి ఉండుట గమనించడమైనది మిగిలిన దామినోస్ రెస్టారెంట్ బాలాజీ కా లని, రేణిగుంట రోడ్డు, తిరుమల బైపాస్ రోడ్డు నందలి రెస్టారెంట్లు,సబ్ వే రెస్టారెంట్ పరిశుభ్రంగా ఉండుట గమనించడం మైనది మరియూ AIR బైపాస్ రోడ్డు నందలి మెగాడోనాల్డ్స్ రెస్టారెంట్ నందు కూడా మంచి కండిషన్లో ప్రమాణలు పాటిస్తూ వ్యాపారం చేయడం గమనించడమైనది KFC వారికి నోటీసులు జరిచేయడం జరిగినది మరియూ రెస్టారెంట్ లన్నింటికి సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్ పాటించవలసిందిగా నోటీసులు జరిచేయడంజరిగినది.

# యోగానిత్యకృత్యం అయినప్పుడే ఆరోగ్యం

● ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.



శ్రీకాళహస్తి.జూన్ 19,మనం న్యూస్:ఆధునిక ప్రపంచంలో పరుగుల జీవితానికి తోడు సరైన ఆహారం మరియు తగిన శారీరక వ్యాయామం లేకపోవడం వలన ఎదురయ్యే తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కోవడానికి ప్రతీ మనిషికి 'యోగ' నిత్యకృత్యంగా మారాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం నిర్వహిస్తున్న యోగా సాధన కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి,ఎన్డీయే కూటమి పార్టీలకు చెందిన పలువురు పాల్గొన్నారు.యోగా సాధన అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూయాంత్రిక జీవితంలో క్షణం తీరిక లేని, నిరంతర ఒత్తిడి, ఆందోళనల మయమైన ఉరుకులు పరుగుల మనిషి జీవితానికి శారీరక ధృఢత్వం, మానసిక ప్రశాంతత కోసం యోగా ఎంతో అవసరం అని అన్నారు. కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి, యం.సుబ్బయ్య, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మిన్నల్ రవి,గుర్రప్ప శెట్టి,షేక్ ఖాదర్ బాషా,డా.యం.ఉమేష్ రావు, డి . వి . నా రా య ణ , ము ని రా జా యాదవ్, గోపీనాథ్,షాకీర్ అలీ,కుమార్,బుజ్జి,పేట బాలాజీ రెడ్డి,కోట చంద్రశేఖర్,యం. యస్. రెడ్డి,హరి,శ్రీనివాసులు రెడ్డి,ఈశ్వర రెడ్డి, వినయ్,సిద్దులయ్య,అస్మత్,సుజిత్, ప్రకాష్,మణిదీప్,జనసేన నాయకుడు పసుపులేటి నవీన్ తదితరులు పాల్గొన్నారు

### ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# సౌత్ జోన్ యు-16 మల్టీ డేస్ మ్యాచ్









వాల్మీకిపురం, జూన్ 19,మనం న్యూస్:ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సౌత్ జోన్ యు-16 మల్టీ డేస్ మ్యాచుల్లో వాయల్పాడు సిడిసిఎ-జివిఎస్ సిఎస్ గ్రౌండ్స్ లో గ్రౌండ్ 1 లో జరిగిన మ్యాచ్ లో కడప మరియు నెల్లూరు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన కడప జట్టు 97 ఓవర్లు బ్యాటింగ్ చేసి 364 పరుగులకు ఆల్ ఔట్ అయింది. ఇందులో సాయి క్రిష్ణ చైతన్య 102 పరుగులు 137 బంతుల్లో,లోకేష్ 62 పరుగులు 107 బంతుల్లో,శివ చరణ్ 68 పరుగులు 127 బంతుల్లో చేశారు. బౌలింగ్ లో నెల్లూరు ఆఫ్ స్పిన్ బౌలర్ అయిన సుశాంత్ 5 వికెట్లకు 76 పరుగులు ఇచ్చారు. రెండవ రోజు తన మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు, కడప లెఫ్ట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్నర్ బి. ముని జ్ఞానేశ్వర్ 5/13 ధాటికి కేవలం 40.4 ఓవర్లలో 128 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. నిఖిల్ రెడ్డి 43 పరుగులు 88 బంతుల్లో సుశాంత్ 30 పరుగులు 40 బంతుల్లో చేశారు. తరువాత ఫాలో ఆన్ లో రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు ఆట ముగిసే సమయానికి 47 ఓవర్లలో 118 పరుగులకు 4 వికెట్లు కోల్పోయింది.సాయి యశ్వంత్ 101 బంతుల్లో 41 పరుగులు చేశారు, వెంకట కార్తి 74 బంతుల్లో 34 పరుగులతో బ్యాటింగ్ ఆడుతున్నాడు.

గ్రౌండ్ 2 లో జరిగిన మ్యాచ్ లో కర్నూలు చిత్తూరు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన కర్నూలు 82.1 ఓవర్లలో 342 పరుగులు చేసి ఆల్ ఔట్ అయింది. ఇందులో రిత్విక్ 159 పరుగులు 162 బంతుల్లో వెంకట సాయి శ్రీ వాస్తవ 59 పరుగులు 92 బంతుల్లో చేశారు.బౌలింగ్ లో చిత్తూరు ఫాస్ట్ బౌలర్ రక్షణ్ సాయి 6 వికెట్ లకు 66 పరుగులు ఇచ్చారు.తరువాత బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 95 ఓవర్లలో 6 వికెట్లకు 511 పరుగులతో బ్యాటింగ్ చేస్తోంది.మహమ్మద్ సారిక అక్తర్ 155 బంతుల్లో 141 పరుగులు తానీశ్వర్ 177 బంతుల్లో 143 పరుగులు చేశారు. వీరిద్దరూ 49 ఓవర్లు బ్యాటింగ్ చేసి 279 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి చిత్తూరు జట్టు 500 పరుగులు దాటేందుకు బాటలు వేశారు.దినేష్ 70 బంతుల్లో 39 పరుగుల వద్ద,రక్షణ్ సాయి 47 బంతుల్లో 68 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నారు.కర్నూలు బౌలర్లలో ఫాస్ట్ బౌలర్ అయిన గిరిధారి 134 పరుగులు యిచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు అని సిడిసిఎ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్ మరియు జిల్లా హెడ్ కోచ్ సునీల్ కుమార్ తెలియచేయడం జరిగింది.శుక్రవారం మన వాయల్పాడు గ్రౌండ్స్ లో జరుగుతున్న మ్యాచ్ లను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ క్రికెట్ విజయ్ సిడిసిఎ సెక్రటరీ సతీష్ యాదవ్ ప్రెసిడెంట్ శ్రీనివాస మూర్తి గారు పరిశీలించి ఆటగాళ్లకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.